# సినిమాలు

## మనవి - వాళ్ళవి



సత్యజిత్ రే

నవతరంగం ఫిల్మ్ స్టడీస్ సమర్పణ

# సినిమాలు

## మనవీ - వాళ్లవీ


సత్యజిత్ రే

తెలుగు అనువాదం

వి.బి. సౌమ్య



నవతరంగం ఫిల్మ్ స్టడీస్

హైదరాబాద్

**సినిమాలు** మనవీ – వాళ్లవీ

సత్యజిత్ రే

తెలుగు అనువాదం: వి.బి. సౌమ్య

**Our Films - Their Films**

Satyajit Ray

Telugu Translation by V.B. Sowmya

ఫిల్మ్ ఫౌండేషన్ ప్రచురణ – మే 2011

© ఆనంద్ వారాల

ప్రతులు : 1000

ముఖచిత్రం : అన్వర్

లే అవుట్ : సి. రాజశేఖర్

వెల : రు. 150

**ప్రతులకు, వివరాలకు :**

నవతరంగం

http://navatarangam.com

సిద్ధారెడ్డి వెంకట్ 9849888773

అరిపిరాల సత్యప్రసాద్ 9966907771

కత్తి మహేష్ కుమార్ 9000998503

ముద్రణ :

చరిత ఇంప్రెషన్స్, ఆజమాబాద్, హైదరాబాద్.

# సినిమాలు

## మనవి


మన చిత్రాలతో సమస్యలు 23

బెనారస్ డైరీ నుండి 29

ఓ చిన్న రోడ్డుపై చాలాసేపు 35

ఒక బెంగాలీ దర్శకుడి సమస్యలు 43

సంగీత గది అన్వేషణలో 49

సినిమాలు తీయడం 53

మనకున్న సవాళ్ళు 62

నా దర్శకత్వంలో కొన్ని కోణాలు 68

పాటలు 77

మహారాజాతో సమావేశాలు 81

భారతీయ నవతరంగం 87

నాలుగు చిత్రాలూ, ఒక లఘు చిత్రమూ 107


## వాళ్లవి


కలకత్తాలో రేన్వా 115

నేను చూసిన కొన్ని ఇటాలియన్ సినిమాలు 127

హాలీవుడ్ నాడూ – నేడూ 133

బ్రిటిష్ సినిమా గురించి 147

బయట మలయమారుతం, లోపల అగ్నిగుండం 156

మాస్కో కబుర్లు 167

గోల్డ్ రష్ 174

చిన్న మనిషి రాసిన పెద్ద పుస్తకం 178

అకిరా కురొసవా 186

టోక్యో, క్యోటో, కురొసవా 193

నవతరంగం – పాత గురువూ 200

నిశబ్ద చిత్రాలు 205

జాన్ ఫోర్డ్‌కు నివాళి 213

'నవతరంగం' నిర్వాహకులు వెంకట్, మహేశ్, సత్యప్రసాద్ గార్లకు, ఆనంద్ వారాల గారికి, ఓపిగ్గా సూచనలందించిన పెద్దలు అరి సీతారామయ్య గారికి, శంకగిరి నారాయణ స్వామి గారికి, అలాగే, పరోక్షంగా సాయం చేసిన – అధ్యాపకులు చంద్రశేఖర్ గారికి, పూర్ణిమకు, స్వాతికి, సింధుగౌతమికి, శ్రీరాంకు మొదట్నుంచీ ప్రోత్సహిస్తూ, ఓపిగ్గా సూచనలందిస్తూ వచ్చిన – నిడదవోలు మాలతి గారికి ధన్యవాదాలు.

నా ఇప్పటి అభిరుచులకూ, ఆలోచనలకూ పునాదులు నిర్మించిన నాన్నకూ నేనేది చేయాలనుకుంటే అది చేయగలిగే స్వతంత్రాన్నీ, ఆత్మవిశ్వాసాన్నీ ఇచ్చిన అమ్మకూ పైకెన్ని తేడాలున్నా నా ఆలోచనలనూ, ఆసక్తులని చిన్నప్పట్నుంచీ పంచుకున్న తమ్ముడికీ... ఈ పుస్తకం అంకితం!

మీ సలహాలూ, సూచనలూ filmstudies@navatarangam.com కు పంపగలరు.

***– వి.బి. సౌమ్య***

# మా మాట

సినిమా అంటే ఇష్టం వున్న ఎవరికైనా సత్యజిత్ రేని పరిచయం చెయ్యాలని ప్రయత్నించడం దుస్సాహసం అవుతుంది. ప్రపంచ సినిమా కాన్వాస్ పై మువ్వన్నెల రంగులద్దిన తొలి భారతీయ దర్శకుడిగా రే అందరికీ సుపరిచితుడు. అప్పటి సినిమాలకు భిన్నంగా, వాస్తవికతే ప్రధాన మాధ్యమంగా మన సినిమాకి ఒక పరిభాషని ఏర్పరిచి, ముందు తరాలలో ఎందరికో దిశానిర్దేశ్యం చేసిన మహానుభావుడాయన. అలాంటి దర్శకుడి దృష్టి నుంచి సినిమా చరిత్రను చూసే అవకాశంగా ఈ పుస్తకాన్ని అభివర్ణించవచ్చు. అందుకే ఈ పుస్తకం సినీ ప్రేమికులకు, ఔత్సాహికులకు ఒక మార్గదర్శి అనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

శీర్షికలో చెప్పినట్లు, ఈ పుస్తకంలోని వ్యాసాలు, రెండు భాగాలుగా విభజించారు. మొదటి భాగంలో రే అప్పటి భారత దేశ సినిమా పరిస్థితిని, సినిమా తీయటంలో దర్శకుడిగా తన అనుభవాలని, కష్టాలని వెల్లడి చేస్తాడు. రెండో భాగంలో ప్రపంచ సినిమా పోకడలని, ఆయన సమకాలికులైన కురొసవ, చాప్లిన్ వంటి ప్రముఖుల గురించి తన అభిప్రాయాలనీ వివరిస్తాడు. మొదటి సగంలో ఎంతో అనుభవంతో విశ్లేషించే గురువులా కనిపిస్తే, రెండొవ సగంలో ఎంతో వినమ్రుడైన విద్యార్థిలా అగుపిస్తాడు. ఇదే ఆయన రచన శైలిలో వున్న ప్రత్యేకత. ఎంతటి గొప్పవాళ్ళైనా నిష్కర్షగా విమర్శిస్తూ, సినిమా చరిత్రలో మైలు రాళ్ళు అనదగిన వ్యక్తులను, సంఘటనలు వివరిస్తూ సాగుతుందీ పుస్తకం.

సత్యజిత్ రే స్వతహాగా దర్శకుడే కాక కథకుడు, సంగీతజ్ఞుడు, చిత్రకారుడు కావటం వల్ల ఆయన చెప్పే ప్రతి విషయం ఇట్టే చదివించేస్తుంది. చాప్లిన్ ని మొజార్ట్‌తో పోల్చడం, జాన్ ఫోర్డ్‌ని బీథోవెన్‌తో పోల్చడం చూస్తే సత్యజిత్ రేకి వివిధ సృజనాత్మక కళల గురించి వున్న అవగాహన బోధపడుతుంది. ఒక కొత్త దృక్కోణంలో చూసే

అవకాశమూ కలుగుతుంది. సినిమా తీయాలని అనుకునేవారికే కాకుండా, సినిమాని ఇష్టపడేవారికి కూడా ఉపయోగపడే అంశాలు ఎన్నో వున్నాయి. ఇదంతా ఆయన రచనా వైశిష్ట్యం గురించి.

ఎప్పుడో అరవై డెబ్బై ఏళ్ళ క్రితం రాసిన ఈ వ్యాసాలలో చిత్ర నిర్మాణ పరిస్థితులను, సినిమా పరిభాషను గురించి ఆయన చేసే వ్యాఖ్యలను గమనిస్తే, ఈ నాటికీ సినిమా వ్యవస్థ ఏ మాత్రం మారలేదని అర్థం అవుతుంది. మూకీ చిత్రాల నుంచి శబ్దచిత్రాలకు జరిగిన మార్పులలో శబ్దప్రాధాన్యత పెరిగి, దృశ్య ప్రాధాన్యత తగ్గిందని వాపోయినా, “స్టార్” నటులకోసం కథలలో మార్పులు చేస్తున్నారని బాధపడినా, యూనియన్ విధానం పై వ్యంగాస్త్రాలు వేసినా, స్టూడియో భారీ బడ్జెట్ సినిమాల పరాజయాల గురించి మాట్లాడినా, అన్నీ ఈ నాటికీ వాస్తవాలుగా కనిపించి ఆశ్చర్యపరుస్తాయి, ఆలోచింపజేస్తాయి.

సినిమాను ఒక కళగానే కాక ఒక సబ్జెక్ట్ గా చదవాలనుకునే వారికి తెలుగు పుస్తకాల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. తెలుగులో సినిమా గురించి వివరణాత్మకంగా, విశ్లేషణాత్మకంగా వచ్చిన పుస్తకాలు చాలా అరుదు. సత్యజిత్ రే ఈ పుస్తకం మొదట్లోనే చెప్పినట్లు – “సాధారణంగా ఒక దర్శకుడు తన సినిమాల గురించి రాయడం చాలా అరుదు” అనేది సాంకేతిక నిపుణులందరి విషయంలోనూ నిజం కావడమే కారణం కావచ్చు. కానీ అలా చెప్పిన ఆయనే వివిధ పత్రికలలో వ్యాసాలను రాసి, వాటిని ఒక పుస్తకంగా తేవడం సినీ ప్రేమికుల అదృష్టమనే చెప్పాలి. అలాంటి అదృష్టాన్ని తెలుగు వారికి కూడా అందజేయాలన్న అభిమతమే మా ఈ తొలి ప్రయత్నానికి కారణం. మీ ఆదరణే ఇలాంటి మరెన్నో ప్రయత్నాలకు ప్రోత్సాహకం కాగలదని మా నమ్మకం.

సంపాదకులు

***నవతరంగం ఫిల్మ్ స్టడీస్***

**సి**నిమాల గురించిన నా వ్యాసాలూ, ప్రసంగాలూ ఓ పుస్తకంగా వేయమని సలహా ఇచ్చిన ఆర్.ఎన్.దాస్ గారికి మొదటగా నా ధన్యవాదాలు. 1971లో ఆయన ఓరియంట్ లాంగ్‌మాన్ కలకత్తా ప్రాంతానికి మేనేజర్ గా ఉన్నప్పటి మాట అది.

ఇన్నాళ్ళూ ఓపిక పట్టినందుకు ప్రచురణకర్తలకి నా కృతజ్ఞతలు. ఈ ఆలస్యానికి కారణం పూర్తిగా నేనే. పాత రచనలను దాచుకోడంలో నేను చూపిన అశ్రద్ధ దీనికి కారణం. చాలా మటుకు ఈ వ్యాసాలన్నీ అప్పటి సినిమా పుస్తకాల పేజీల్లోనూ, ఫిల్మ్ క్లబ్ల బులెటిన్ల లోనూ, దినపత్రికల్లోనూ ఇతర పత్రికల్లోనూ వచ్చినవే. కొన్ని పాత వ్యాసాల్ని మళ్ళీ సంపాదించడంలో సాయపడ్డ నిమాయ్ ఘోష్, శ్రీ శునిత్ సేన్ గుప్తా గార్లకి ధన్యవాదాలు.

చివరగా, ఈ పుస్తకం ఆద్యంతమూ వెన్నంటి ఉన్న శ్రీ నిర్మల్య ఆచార్య గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

**– సత్యజిత్ రాయ్**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=294**